RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
ఆదివారం । 2 । ఆగస్టు । 2026

## తల్లిపాలే నవజాత శిశువుకు రక్షణ కవచం



**కొత్తగూడెం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం బస్టాండ్‌లో తల్లిపాలిచ్చే గదిని జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు ప్రారంభించి, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన పోషకాలు అందించి వ్యాధుల నుంచి రక్షిస్తాయని, తేనే, పంచదార వంటి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అర్బన్ సీడీపీవో, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, మహిళా సాధికారిత జిల్లా బృందం, ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా జీఎంగా వెంకటరమణ బాధ్యతలు
## ఘనంగా సత్కరించిన టీబీజీకేఎస్ నాయకులు



**కొత్తగూడెం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ వెంకటరమణను టీబీజీకేఎస్ నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. అనంతరం జీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ఆయన నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ , ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు, బోరింగ్ శంకర్, కాగితపు విజయ్ ,గిన్నారపు మహేందర్, మాదాసు ఈశ్వరరావు ,ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రాజేష్ ,కిష్టారం పిట్ సెక్రటరీ కే ఆంజనేయులు ,ఆరే దివ్య, అనుదీప్, ఎన్ శంకర్, దేవ్ సింగ్ ,కిరణ్ కుమార్ ,గంధమల్ల దుర్గ , తిరుపతి ,విద్యాసాగర్, రంజిత్, రాజ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలు

**- సత్కరించిన టిబిజికేఎస్ నాయకులు**

**కొత్తగూడెం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**



సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా జి. రాజేంద్ర ప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేట్ పర్సనల్ విభాగంలో ఏజీఎం(పర్సనల్)గా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతిపై ఈ బాధ్యతలు అప్పగించారు. గడిపల్లి రాజేంద్ర ప్రసాద్‌ను టీబీజీకేఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుక్రిష్ణ, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ రావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడపరాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబెర్స్ కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, గిన్నరాపు మహేందర్ , కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ శివకుమార్, బ్రాంచ్ కమిటీ మెంబర్ రవివర్మ, ఫిట్ సెక్రెటరీలు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, అసిస్టెంట్ ఫిట్ రాజేష్ గారు,మరియు టీబీజికెఎస్ నాయకులు శంకర్, శ్రవణ్, ప్రశాంత్, జెన్ని జాకబ్, సత్యనారాయణ, తోట అశోక్, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది..

## భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగొద్దు : ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
ద్వేషపూరిత ప్రసంగాల నిరోధక బిల్లులో భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా అవసరమైన మార్పులు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక సెలెక్ట్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు, సాహిత్యం, కళలు, పరిశోధనలకు చట్టంలో తగిన మినహాయింపులు ఉండాలని సూచించారు. అన్ని పక్షాల అభిప్రాయాలతో సమగ్ర నివేదికను వర్షాకాల సమావేశాల ముగిసేలోపు శాసనసభకు సమర్పిస్తామని తెలిపారు.

# మణుగూరు డీప్ సైడ్ కోల్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలి

### సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఐఎన్టియుసి ధర్నా






**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
మణుగూరు డీప్ సైడు గోల్డ్ బ్లాక్ ను నేరుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఐ ఎన్ టి యుసి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి11వ తేదీ వరకు జరుగునున్న కమర్షియల్ వేలం నుండి ఈ బ్లాకు మినయించాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కోరుతూ లేక పంపుతున్నట్లు తెలిపారు. వేలంలో మణుగూరు డీప్ సైడ్ కోల్ బ్లాక్ ను ఉంచడంపై యూనియన్ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తుందన్నారు. అలాగే ప్రైవేట్ సంస్థలను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ వేళలో జెన్కో సంస్థతోపాటు పలు ప్రైవేట్ సంస్థలు పాల్గొననున్నట్లు తెలుస్తుందన్నారు. అయితే ఈ బుక్ బ్లాకు ప్రైవేట్ సంస్థలకు కేటాయించకూడదని యూనియన్ కోరుతున్నట్లు తెలిపారు. మైనింగ్ రంగంలో సరైన అనుభవం, సాంకేతిక నైపుణ్యం, భారీ యంత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది కొరత ఉంటుందని వివరించారు. ఆయా పనులను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్కు అప్పగించడం వల్ల భద్రత ప్రమాణాలు దెబ్బతింటాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ ప్రస్తుతం సింగరేణి ఆధ్వర్యంలో ఉన్న పీకే ఓసి గనికి ఆనుకునే ఉంటుందని వివరించారు. సింగరేణిసంస్థ వద్ద ఇప్పటికే ప్రపంచ స్థాయి భారీ యంత్రాలు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, రైల్వేసైడింగ్స్, అనుభవజ్ఞులైన సాంకేతిక సిబ్బంది, స్థానిక కార్మిక శక్తి అందుబాటులో ఉన్నారని తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పై ఒత్తిడి తీసుకువచ్చి ఈ బ్లాకు వేలం నుండి ఉపసంహరింప చేయాలని డిమాండ్ చేశారు. దీనిని ప్రభుత్వాల మధ్య ఒప్పందం లేదా పి ఎస్ యు అలాట్మెంట్ ప్రాతిపదికన నేరుగా సింగరేణి కే కేటాయించేలా చూడాలని కోరారు. వేలం ప్రక్రియ ప్రారంభం కాకముందే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, గనుల మంత్రిత్వ శాఖలు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సింగరేణి ప్రయోజనాలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వానికి పంపిన లేఖలో కోరినట్లు ఆ యూనియన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరావు పేర్కొన్నారు.

## మణుగూరు డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని ఐఎన్టీయూసీ ధర్నా




**కొత్తగూడెం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. సింగరేణికి అన్ని బొగ్గు బ్లాక్‌లను కేటాయించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన బ్లాక్‌లలో పనులు ప్రారంభం కాకపోవడంపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు సకినాల సమ్మయ్య, ఎం. కొమరయ్య, పోశం శ్రీనివాస్, భీముడు, జీదుల రాజేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, మేంగాని అశోక్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, డి. శంకర్ బాబు, కె. నటరాజ్, సీహెచ్ సాగర్, మల్లికార్జున రావు, భరత్, జలి కిరణ్, సీతారాం, లగ్గాల అజయ్, కే. నాగేశ్వరరావు, రాజశేఖర్, వై. శంకర్రావు, వల్లల సాంబమూర్తి, ఎస్‌డి. యాకుబుద్దీన్, గులాం గౌస్, బొజ్జ వెంకటస్వామి, ప్రభాకర్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, బండి సంపత్, శ్రీకాంత్ శర్మ, శేఖర్, గిరిబాబు, ఏసురత్నం, చంద్రశేఖర్, ఎస్. మహేశ్వరావు, కట్ట నరసింహారావు, చిప్ప నరేష్, జనార్ధన్, విజయ్ కుమార్, సముద్రాల శ్రీనివాస్, వినోద్ భున్, దాసరి శ్రీను, కృష్ణ, ఖాజా పాషా, రమేష్, రబ్బాని, భూక్య బాబు, శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, సందీప్, వెంకటేశ్వరరావు, రంగినేని వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు వెంకట దుర్గా, అశ్విని, వాసంతిక, అనుష, ఉమా స్పందన, రమణ పాల్గొన్నారు.

## నూతన జీఎంలకు శుభాకాంక్షలు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో జీఎం (పర్సనల్, ఐఆర్ అండ్ పీఎం)గా కిరణ్ కుమార్, జీఎం (పర్సనల్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్)గా అజయ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆధ్వర్యంలో సంఘం నాయకులు నూతన జనరల్ మేనేజర్లను కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాల రంగయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయాలని, పెండింగ్‌లో ఉన్న క్యాడర్ స్కీమ్‌లు, ప్రమోషన్లు, ఉద్యోగ సంబంధిత పరిపాలనా అంశాలు, సంక్షేమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అలాగే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు, గత ఏడాది లాభాల వాటాను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం రీజియన్‌లో అండర్‌గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ కన్వర్షన్ సమస్యను పరిష్కరించి, అండర్‌గ్రౌండ్ కార్మికులతో సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ, యాజమాన్యం కార్మికుల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని నూతన జీఎంలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి సామల రాము, పిట్ కార్యదర్శులు అనంతలక్ష్మి, నరేష్, నితిన్, కమల్, మధు కృష్ణ నాయకులు,హుమాయూన్, మల్లికార్జున్, నాగయ్య,శ్యాం, ఉషా, రజిత, సౌమ్య, రామకృష్ణ, సుష్మ, కృష్ణ, రవీందర్, పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్. వెంకట రమణ

**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా సీహెచ్ వెంకట రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, నూతన జనరల్ మేనేజర్‌కు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీహెచ్ వెంకట రమణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధన, కార్మికుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమష్టి కృషితో కొత్తగూడెం ఏరియాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏరియాలోని గనులు, అనుబంధ విభాగాల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఉత్పాదకత పెంపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేసి సంస్థ ప్రగతికి తమవంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు, ఏజీఎం (ఫైనాన్స్) బిబత్స,ఏజీఎం (సివిల్) సి. హెచ్. రామకృష్ణ



,డీజీఎం (ఐఈడీ) యోహాన్, ఏరియా ఇంజనీర్. వి. రామకృష్ణ , సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, (సీఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్యా , కె. రాజారాం , వీకేసీమ్ మేనేజర్ మురళి, డీజీఎం స్టోర్స్ మైనేని శ్రీనివాస్ , ఇతర విభాగ అధికారులు, ఉద్యోగులు, పాల్గొని నూతన జనరల్ మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ డిమాండ్




**కొత్తగూడెం, ఆగస్టు 2 (తెలంగాణ వాణి):**
మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, జెన్‌కోను బొగ్గు బ్లాక్ వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, సింగరేణి భవిష్యత్, కార్మికుల ఉపాధి దృష్ట్యా ఈ బ్లాక్‌ను ఇతర సంస్థలకు ఇవ్వొద్దని కోరారు. సింగరేణిని బలహీనపరిచే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆళవందార్ వేణు మాధవ్, రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. వేంకటష్, ఎస్. నర్సింగ్ రావు, కె. బీరయ్య, ఏ. ప్రభాకర్, ఎం. రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో స్కార్ఫ్ డే




**లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి)**
ప్రపంచ స్కార్ఫ్ డే సందర్భంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్జీఎఫ్ ) ఆధ్వర్యంలో శనివారం భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవి పల్లిలో స్కార్ఫ్ డే నిర్వహించారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో సేవా దృక్పథానికి ప్రతిబింబంగా నిలిచే స్కార్ఫ్ డే ఆవశ్యకత గురించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు జ్యోతిరాణి, కళ్యాణి,అంజమ్మ, యశోద, కళావతి, కబ్స్, బుల్ బుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై కృషిచేస్తా: కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



**పాల్వంచ (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని పాత పాల్వంచ 46వ డివిజన్‌లో కార్పొరేటర్ కొత్వాల విమలదేవి విస్తృతంగా పర్యటించారు. శనివారం డివిజన్ లోని గడియకట్ట, నాయుడుపేటలో పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయం పరిసరాల్లో పారిశుధ్య పనులను, బోర్లు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ పాత పాల్వంచలో 46వ డివిజన్ లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలకు ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది యూసూబ్, జాకీర్, కృష్ణ గ్రామస్తులు మసనం శరత్, సాగర్, పాశం పార్వతమ్మ, వనమా రమణయ్య, బర్ల ప్రమీల, తలారి సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
ఆదివారం । 2 । ఆగస్టు । 2026

## సింగరేణి జీఎం గా బాధ్యతలు చేపట్టిన కే. అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సంఘ నాయకులు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ పర్సనల్ విభాగంలో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ & సెక్యూరిటీగా కే. అజయ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్ ఐఆర్ వింగ్‌లో ఏజీఎం (పర్సనల్)గా పనిచేస్తూ పదోన్నతి పొందిన ఆయన, ప్రధాన కార్యాలయంలోని జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం జి.వి. కిరణ్ కుమార్, జీఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్సీ ఏజేఎస్ఎం. మురళీధర రావు, డీజీఎం (పర్సనల్)లు బి. శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.డి. జాకీర్ హుస్సైన్, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, సెక్యూరిటీ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, సీఎంఓఏఐ ప్రతినిధులు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం యూనియన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బద్లావ్ జరూరి హై నినాదంతో 6 నుంచి సీపీఐ ప్రజాచైతన్య యాత్రలు



(తెలంగాణ వాణి) కొత్తగూడెం:

ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బద్లావ్ జరూరి హై మార్పు కావాలి నినాదంతో ఆగస్టు 6 నుంచి వారం రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తెలిపారు. శనివారం కొత్తగూడెంలో యాత్ర ప్రచార గోడపత్రాలు, కరపత్రాలను విడుదల చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలు, పోడు భూముల పట్టాలు, అసంఘటిత కార్మికుల సమస్యలు తదితర ప్రజా సమస్యలపై గ్రామాల్లో చైతన్యం కల్పిస్తూ యాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఎస్ కె ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో అనారోగ్య బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు బాధితులకు ఆర్థిక సాయం అందజేత



అశ్వారావుపేట, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):

అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు కార్యకర్తలను బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సోరియాసిస్‌తో బాధపడుతున్న కొనకళ్ల వెంకటేశ్వరరావును ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న ఆర్సీఎం చర్చి పాస్టర్ దుక్కిపాటి చార్లెస్ కుమార్‌కు పండ్లు, బ్రెడ్‌తో పాటు రూ.3,000 నగదు సహాయం అందజేశారు. అలాగే గుండె సమీపంలో ట్యూమర్‌తో బాధ పడుతున్న బొమ్మగాని లచ్చిబాబును పరామర్శించి పండ్లు, బ్రెడ్‌తో పాటు రూ.5,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయజ్యోతి, డా. ప్రసాద్, కాసాని చంద్రమోహన్, అశ్వారావుపేట మాజీ టౌన్ అధ్యక్షుడు సంపూర్ణ, అచ్యుతాపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు పంబి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న ఐటీఐఏటీసీ జాబ్ మేళా

ఖమ్మం (తెలంగాణ వాణి)




ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ టేకులపల్లి ఆధ్వర్యంలో ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం ఆగస్టు 6న ఉదయం 10 గంటలకు 100 శాతం అప్రెంటిస్‌షిప్ & ప్లేస్‌మెంట్ జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ జి. సక్రు తెలిపారు. ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ జి. రవి (9989637594)ను సంప్రదించాలని తెలిపారు.

## రూ.52 కోట్ల పెట్టుబడి మోసం బట్టబయలు

**అధిక లాభాల ఆశ చూపి కోట్ల రూపాయలు కాజేసిన కాంట్రాక్టర్ అరెస్ట్**

**35 వాహనాలు, మూడు అంతస్తుల భవనం, ప్లాట్ స్వాధీనం..**

**మరిన్ని ఆస్తులపై పోలీసుల దృష్టి**





లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):

అధిక లాభాల పేరుతో పెట్టుబడిదారులను నమ్మించి రూ.52 కోట్ల మేర మోసానికి పాల్పడిన భారీ ఆర్థిక నేరాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను కేరళలో అరెస్టు చేసి జిల్లాకు తరలించారు. అతని వద్ద ఉన్న నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలు, మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు చేపట్టిన దర్యాప్తులో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నమ్మకం పేరుతో భారీ మోసంభరత్ కుమార్ తాను భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, కాంట్రాక్ట్ పనుల్లో భాగస్వామ్యం కల్పించి అధిక లాభాలు అందిస్తానని పలువురిని నమ్మించాడు. లాభాల్లో 4 శాతం వాటా ఇస్తానని హామీ ఇస్తూ నకిలీ ఒప్పందాలు, తప్పుడు పత్రాలు సృష్టించి సుమారు రూ.52 కోట్ల పెట్టుబడులు సేకరించినట్లు పోలీసులు గుర్తించారు.

**కేరళలో అరెస్ట్**

సాంకేతిక ఆధారాలు, బ్యాంకు లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడు కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడే అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకొచ్చారు.

**స్వాధీనం చేసుకున్న ఆస్తులు**

దర్యాప్తులో భాగంగా 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన భద్రాచలం రాజీవ్‌నగర్‌లోని మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను కూడా గుర్తించారు.

**దర్యాప్తు కొనసాగుతోంది**

ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖా తాలు, ఇతర నేరార్జిత ఆస్తులపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మరిన్ని బాధితులను గుర్తించి పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే పనిలో ఉన్నట్లు వెల్లడించారు.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక**

తక్కువ సమయంలో రెట్టింపు లాభాలు, భారీ రాబడులు ఇస్తామని చెప్పే వ్యక్తులు, సంస్థలను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని డీఎస్పీ ప్రజలకు సూచించారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన లక్ష్మీదేవిపల్లి పోలీసులు, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

## బెల్టు షాపులను వెంటనే మూసివేయాలి: ఏఐవైఎఫ్

**- ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేత**

కొత్తగూడెం (తెలంగాణ వాణి)




గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్టు షాపుల వల్ల మద్యం సులభంగా అందుబాటులోకి వచ్చి యువత వ్యసనాలకు బానిసవుతోందని, కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు మహిళలు, చిన్నారులు గృహహింసకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రమ బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని, మద్యం అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బెల్టు షాపులకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, మద్యపాన నియంత్రణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం కోసం బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ఫహీమ్ దాదా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. ఖయ్యూమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, మజ్జిగ రణధీర్, కొయ్యడ రవి, గోపి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి, పరిశుభ్రతకు అందరూ సహకరించాలి : సర్పంచ్ బోడ బాలు నాయక్




టేకులపల్లి, ఆగస్టు1 (తెలంగాణ వాణి)

టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ, గ్రామ పరిశుభ్రత మరియు గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ... వర్షాకాలంలో జ్వరాలు, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులు:** వీవీబీరాంజీ పనుల్లో భాగంగా గ్రామంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

**నీటి నిల్వ విధానాలు:** ప్రతి రైతు తమ పొలంలో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంటికీ ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

**జలవనరుల పరిరక్షణ:** గ్రామంలోని చెరువులు, కుంటల అభివృద్ధికి గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, వీవీబీరాంజీ ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సెర్ప్ లక్ష్యాల అమలులో నిర్లక్ష్యం సహించం కలెక్టర్ దివాకర్ టీఎస్




ఖమ్మం (తెలంగాణ వాణి)

సెర్ప్ కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేసి, స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో బ్యాంకు లింకేజీ, రుణాల వసూళ్లు, వీఓ భవనాల నిర్మాణం, మహిళా సంఘాల ఆర్థిక సాధికారతపై సమీక్ష నిర్వహించారు. బ్యాంకు రుణాల మంజూరు, ఎన్‌పీఏల తగ్గింపు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అధికారి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, అడిషనల్ డిఆర్డిఓ,



డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్,డిఆర్డిఏ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## చర్మకారుల చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి : కూసపాటి శ్రీనివాస్ మాదిగ



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

చర్మకారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 3న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు కూసపాటి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. ఇళ్లులేని చర్మకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం, సూర్యా ప్యాలెస్ ఎదురుగా ఉన్న స్థలంలో చర్మకారుల కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చర్మకారులు, లిడ్‌క్యాప్ శిక్షణ పొందిన వారంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కుశపాటి శ్రీనివాస్ మాదిగ, వేలేటి వెంకటేశ్వరరావు, యాతాకుల రాజేశ్వరి, ఇనుముల ఇర్మియ, దాసరి సారథి, లక్ష్మి, రమేష్, శ్రీనివాస్, దేవుడు రాంబాబు, తేనేటి రాంబాబు, వలస సీతారాములు, పర్లపల్లి మల్లికార్జున్, రోడ్డ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు15 వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే అధికారుల పాత్ర కీలకమైనది: ఎమ్మెల్యే జారె**



అశ్వారావుపేట ఆగస్టు 01 (తెలంగాణ వాణి)

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట క్యాంపు కార్యా లయంలో ఆగస్టు 15 స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల ఏర్పా ట్లు మరియు అభివృద్ధి పనుల పై కీలక సమీక్ష సమావేశం నిర్వ హించారు ఈ సమావేశంలో ని యోజకవర్గంలోని ఐదు మండ లాలకు చెందిన ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు ఎంఈఓలు, ఫారె స్ట్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు మరియు వి విధ శాఖల అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వ హించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభి వృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రయోజ నా ర్థం ప్రభుత్వం చేపడుతున్న పనుల్లో ఎలాంటి అలసత్వం వ హించవద్దనీ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక మినీ స్టేడియంలో ఆగస్టు15 వేడుకల నిర్వహణకోసం చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కక్కిరాల రత్నాకర్‌కు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నివాళి

**పార్టీకి ఆయన మరణం తీరని లోటు**



అశ్వారావుపేట, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):

దమ్మపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కక్కిరాల రత్నాకర్ అనా రోగ్యంతో మృతిచెందడంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శని వారం దమ్మపేటకు చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా ఆయన పార్థివదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి గౌరవం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. రత్నాకర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొం టూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, పగడల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్, పాందేట్టి పెద్ద వెంకటేశ్వరరావు, పిట్టల శ్రీను, చిన్నశెట్టి గోపి, జి. నాగరాజు, దేవయ్య, అయ్యప్పజెట్టి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
ఆదివారం । 2 । ఆగస్టు । 2026

# ఖమ్మంను అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి: కలెక్టర్ దివాకర్ టీఎస్




**ఖమ్మం: (తెలంగాణ వాణి)**

జిల్లాలోని చెరువులు, సరస్సులు, నదీ తీర ప్రాంతాలను అభివృద్ధి చేసి ఖమ్మంను రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కలకోట, బయ్యారం, వైరా, పాలేరు, మధిర రివర్‌ఫ్రంట్, జమలాపురం, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం తదితర ప్రాంతాల అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పర్యాటక రంగం ద్వారా ఉపాధి, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.

# మూకమామిడి పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట (తెలంగాణ వాణి)**

ములకలపల్లి మండలం మూకమామిడి పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్తులు పంచాయతీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఏకలవ్య పాఠశాల, మూకమామిడి ప్రాజెక్టుకు సీతారామ కాలువ నీరు, ఇంటర్నెట్ సౌకర్యం, రామాలయం అభివృద్ధి, గ్రామీణ రహదారుల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రేగా కాంతారావుపై కుట్రపూరితంగానే కేసులు నేరుగా ఎదుర్కోలేకనే చిల్లర రాజకీయాలు

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్

**టేకులపల్లి, ఆగస్టు1 (తెలంగాణ వాణి)**



ఒక మహిళను అడ్డుపెట్టుకుని గిరిజన నాయకుడిపై కేసు బనాయించడం తీవ్ర సిగ్గుచేటని, బిఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావు ఎలాంటి తప్పు చేయలేదని టేకులపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కొన్నేళ్లుగా ఆయన వెంట నడుస్తూ, ఆయన చేసిన అభివృద్ధిని కళ్లారా చూసి ప్రేరణ పొందిన తామందరం ప్రజాసేవలో నిలబడ్డామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రేగా కాంతారావుకు లభిస్తున్న ప్రజాదరణను, గుర్తింపును ఓర్వలేకే ఈర్ష్యతో ఆయనపై కుట్రపూరితంగా తప్పుడు కేసులు నమోదు చేయించారని మండిపడ్డారు.రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకనే అగ్రవర్ణాల నాయకులు ఇటువంటి కుటీల రాజకీయాలకు పాల్పడుతున్నారని, వాటికి త్వరలోనే చరమగీతం పాడుతామని ఆయన హెచ్చరించారు. ప్రచార మాధ్యమాల్లో వస్తున్న అసత్య వార్తలు తాత్కాలికమేనని, తమ నాయకుడు అభివృద్ధి ప్రదాతగా ఇన్ని ఇబ్బందులు, కేసులు ఎదురైనా క్లీన్ చిట్‌తో నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు పొందే సునకానందం కొద్దిరోజులు మాత్రమేనని, న్యాయమే గెలుస్తుందని బొమ్మెర్ల వరప్రసాద్ స్పష్టం చేశారు.

# ఓటరు నమోదు కార్యక్రమంలో విశేషంగా పనిచేసిన బీఎల్‌ఏలకు నగదు ప్రోత్సాహకం



**టేకులపల్లి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)**

ఓటరు నమోదు కార్యక్రమంలో విశేషంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ.5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, నాయకులు కోరం సురేందర్ మాట్లాడుతూ మిగిలిన ఓటరు నమోదు ప్రక్రియను కూడా అదే నిబద్ధతతో పూర్తి చేసి ప్రతి అర్హుడి పేరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు నమోదు కీలకమని పేర్కొన్నారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**అశ్వారావుపేట ఆగస్టు 01 (తెలంగాణ వాణి)**

అశ్వారావుపేట పట్టణంలో ఎంతో అర్భాటంగా ప్రారంభించిన ప్రభుత్వడిగ్రీ కళాశాల నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, అధికారుల నిద్రాణస్థితికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా కళాశాలకు కనీస నిధులు ఒక్క రూపాయి కూడా కేటాయించక పోవడం చూస్తుంటే ఇదేనా విద్యార్థుల భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధా? అని స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

**బందెల దొడ్డిలా కళాశాల! విద్యా వ్యవస్థకు మీరిచ్చే గౌరవం ఇదా ?**

కళాశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు తీవ్ర నిరాశే ఎదురైంది. అడుగుపెడితే చెత్తాచెదారంతో ఒక బందెల దొడ్డిని తలపించేలా ఉన్న గదులను చూసి విద్యార్థులు దిగ్భ్రాంతి చెందారు.

**బోర్డు లేదు....భవనం లేదు**

కళాశాల అని చెప్పుకోవడానికి బయటకు కనీసం ఒక పేరు బోర్డు కూడా లేకపోవడం శోచనీయం. సొంత భవనం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాలపై అంతస్తులో అరకొర గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు.

**శుభ్రం చేసేవారే లేరు**

అద్మి షన్లు పూర్తయి తరగతులు ప్రారంభమైనా గదులను శుభ్ర పరిచే కనీస పారిశుధ్య సిబ్బంది కూడా లేకపోవడం ఇక్కడి దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది. పడిపోతున్న అడ్మి షన్లు మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. గతేడాది 20 మంది, ఈ ఏడాది 35 మందితో మొత్తం 55 మంది విద్యార్థులు, 7 గురు గెస్ట్ ఫ్యాకల్టీతో ఈ కళాశాల నామమాత్రంగా నడుస్తోంది.

**కాకతీయ యూనివర్సిటీ నిద్రపోతోందా? అధికారులు ఏం చేస్తున్నారు?**

కళాశాల మంజూరై మూడేళ్లు అవుతున్న కాకతీయ యూనివర్సిటీ యాజమాన్యం గాఢ నిద్రలో మునిగిపోయిందా? అనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.




డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల భవనం

**ఇన్‌ఛార్జి పాలనతో మభ్య పెడుతున్నారా?**

సత్తుపల్లి జేవియర్ డిగ్రీ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా ఉన్న గోపిను ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమించారు. రెండు చోట్లా బాధ్యతలు నిర్వర్తించలేక, ఇక్కడ పూర్తిస్థాయి దృష్టి పెట్టలేక కళాశాల వెనుకబడిపో తోంది. పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించడంలో యూని వర్సిటీ, విద్యాశాఖ అధికారులు చూపుతున్న అలసత్వం స్ప ష్టంగా కనిపిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

**ఎమ్మెల్యే హామీలు నీటి మూటలేనా?**

స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారా యణ కళాశాలకు అద్దె భవనాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని చెప్తున్నారు. కానీ ఆ హామీలు ఎప్పుడు కార్య రూ పం దాలుస్తాయి? ప్రజా ప్రభుత్వం అని ప్రచారాలు చేసుకోవ డమేతప్ప, గిరిజన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలనే తపన స్థానిక ప్రజాప్రతినిధుల్లో గానీ ప్రభుత్వంలో గానీ ఏ కోశానా కని పించడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివరణ**

ఈ విషయమై కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గోపిను వివరణ కోరగా సోమవారం నుండి పారిశుధ్య పనులు చేపడతామని ఇప్పటికీ గెస్ట్ లెక్చర్లను నియమించామని, త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే అద్దె భవనాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారని, పట్టణ ప్రజలందరి సహాయ సహకారాలు అందించాలని ప్రిన్సిపాల్ కోరారు.

**తక్షణమే చర్యలు తీసు కోకపోతే పోరాటం తప్పదు**

అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తక్షణమే సొంత భవనం, అవసరమైన నిధులు మంజూరు చేయాలని, పూర్తిస్థాయి సిబ్బందిని పారిశుధ్య కార్మికులను నియమించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని, కాకతీయ యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వదిలి స్పందించకపోతే అశ్వారావుపేట విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

# రైతులకు పంట కుంటలపై అవగాహన

**జూలూరుపాడు : ఆగస్టు 01 ( తెలంగాణ వాణి ):**

మండల పరిధిలో ఉన్న పుల్లుడు తండా (వెనక తండా), బొజ్జ తండా గ్రామపంచాయతీల పరిధిలో రైతులకు పంట కుంటల (ఫార్మ్ పాండ్స్) ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ రైతులతో కలిసి నేరుగా పంట పొలాలను సందర్శించి పంట కుంటల నిర్మాణం, వాటి ప్రయోజనాలపై వివరించారు. ప్రస్తుత వర్షపాతం పరిస్థితులు, భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో పంట కుంటను ఏర్పాటు చేసుకోవడం అవసరమని సూచించారు.ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్న పంట కుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో పంటలకు రక్షణాత్మక సాగునీరు అందించవచ్చని తెలిపారు. అలాగే భూగర్భ జలాల మట్టం పెరిగి బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని, తక్కువ వర్షపాతం ఉన్న సంవత్సరాల్లో కూడా పంటలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.పంట కుంటల ద్వారా చేపల పెంపకం వంటి అనుబంధ ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని, నేల కోతను తగ్గించి వర్షపు నీటి వృథాను నివారించవచ్చని వివరించారు. అదనంగా పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించి రైతులకు



స్థిరమైన ఆదాయం అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. నీటి సంరక్షణతో వ్యవసాయ ఉత్పాదకత పెరిగి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి రైతు తన భూమి పరిస్థితులకు అనుగుణంగా పంట కుంట ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని పంట కుంటల నిర్మాణంపై తమ సందేహాలను నివృత్తి చేసుకుని, వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# గోదావరి వరదల్లో ఇసుక ర్యాంపులు నిలిపివేయాలి: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ



**చర్ల: (తెలంగాణ వాణి)**

గోదావరి వరదల సమయంలో కూడా ఇసుక ర్యాంపుల నిర్వహణ వల్ల కార్మికులు, లారీ డ్రైవర్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ఆరోపించారు. వీరాపురం ఇసుక ర్యాంపులో వరదలో పలువురు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని తెలిపారు. వెంటనే ఇసుక ర్యాంపులను నిలిపివేయాలని, ఆదివాసీలపై నమోదైన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ మహిళా సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద పూర్తిగా తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలి: సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

**దుమ్ముగూడెం, 1 ఆగస్టు (తెలంగాణ వాణి):**

గోదావరి వరదల ప్రభావంతో ముంపునకు గురైన ప్రజలు పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు పునరా వాస కేంద్రాల్లోనే ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సూచించారు. శనివారం దుమ్ముగూడెం మండలం గం గోలు గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, ప్రగళ్లపల్లె రైతు వేదికలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాధితులకు నాణ్యమైన ఆహారం, సురక్షిత తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, నిరంతర విద్యుత్ సర ఫరా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని, ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వరద బాధితుల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఎలాంటి



ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో సీఐ వెంకటప్పయ్య, తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ వీరారెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 56 అడుగులకు చేరిన గోదావరి



**- కొనసాగుతున్న మూడో ప్రమాద హెచ్చరిక**

**- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి : కలెక్టర్ అంకిత్**

**భద్రాచలం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శనివారం ఉదయం 10 గంటలకు 56 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరిలో 15.90 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ అంకిత్ గోదావరి స్నాన ఘాట్లు, కరకట్ట, భద్రాచలం కూనవరం ప్రధాన రహదారి వెంట వరద పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని, అక్కడ తాగునీరు, ఆహారం, వైద్యం, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వరద నీటిలోకి వెళ్లడం, గోదావరిలో స్నానాలు చేయడం, సెల్ఫీలు తీయడం, చేపలు పట్టడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు హెచ్చరించారు. వదంతులను నమ్మవద్దని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఆయన తెలిపారు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో పర్యటించిన డైరెక్టర్ (పి.పి.) కే. వెంకటేశ్వర్లు



**టేకులపల్లి, ఆగస్టు1 (తెలంగాణ వాణి)**

సింగరేణి డైరెక్టర్ (పి.పి.)కే.వెంకటేశ్వర్లు శనివారం ఇల్లందు ఏరియా పరిధిలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో పర్యటిం చారు.ఈ సందర్భంగా బొగ్గు తవ్వకం జరుగుతున్న క్వారీని క్షుణ్ణంగా పరిశీలించారు.అక్కడ జరుగుతున్న బొగ్గు వెలికితీత, లోడింగ్,రవాణా పనులను ప్రత్యక్షంగా పరిశీలించి,రోజువారీ బొగ్గు ఉత్పత్తి,రవాణా,వర్షాకాలంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి ఏరియా జన రల్ మేనేజర్ వి. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు.డైరెక్టర్ (పి.పి.) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వర్షాకాలంలో ఎదు రయ్యే ఆటంకాలను అధిగమిస్తూ బొగ్గు ఉత్పత్తి, రవాణా పనులు నిరంతరాయంగా కొనసాగేలా తగిన ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రక్షణ ప్రమాణాలను పాటిస్తూ నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం ఓపెన్ కాస్ట్ మేనేజర్ కె. శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, నరసింహారావు అరుణ్ దినకర్, బండి రాము, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ

- చీకుపల్లి, పెద్దగొల్లగూడెం దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క



**ములుగు/వాజేడు, ఆగస్టు1 (తెలంగాణ వాణి)**

గోదావరి వరద శాంతించాలని శనివారం వాజేడు మండలంలోని ముళ్ళకట్ట పూసూరు వంతెన వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి పరిశీలించి గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ చేశారు. అనంతరం చీకుపల్లి పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుకవాగు వంతెన వద్ద భారీ వర్షాలకు దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించి, పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి నది వరద ప్రవాహంపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, బ్యాక్ వాటర్ ద్వారా గ్రామాలు కాలనీలు ముంపుకు గురైతే వెంటనే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## విడదీయరాని స్నేహబంధం..
## మా నిజాయితే నిజమైన స్నేహం





**కన్నాయిగూడెం, ఆగస్టు1 (తెలంగాణ వాణి )**

నిజమైన స్నేహితులు అంటే మన కష్టసుఖాలలో తోడుగా ఉంటారు అదే రీతిలో బుట్టాయిగూడెం మరియు చింతగూడెం గ్రామంలో ఏర్పడింది రెండు గ్రామాల్లో నుంచి ముగ్గురు వ్యక్తులు గత 31సం,రాల నుంచి వాళ్ల స్నేహం కొనసాగుతోంది వీరి స్నేహంలో నమ్మకాన్ని నిలబెట్టే వెలకట్టలేని బంధాన్ని పంచి కష్టకాలంలో తోడు ఆపదలో లేదా బాధలో ఉన్నప్పుడు ఎప్పుడూ వెన్నుదన్నుగా ఒకరికి ఒకరు నిలుస్తూ వారి నిజాయితీని చాటుకున్నారు నిస్వార్థ ప్రేమతో ఎలాంటి ఆశలు లేదా ఆంక్షలు లేకుండా స్వచ్ఛమైన ప్రేమను పంచుతూ వారి గొప్ప స్నేహానికి 31సంవత్సరం గడిచింది స్నేహానికి వయసుతో సంబంధం లేదని నిజమైన స్నేహం కాలం గడిచే కొద్దీ మరింత బలపడుతుందని నిరూపిస్తున్నారు ఈ ముగ్గురి స్నేహితుల పేర్లు సునార్కని నర్సింహారావు,గాంధేర్ల సమ్మయ్య,దుర్గం రాజు 1995 నుంచి ఇప్పటివరకు ఎలాంటి మనస్పర్థలు లేకుండా తమ స్నేహాన్ని కొనసాగిస్తున్నారు.ముగ్గురిలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు మిగతా ఇద్దరూ ఆపన్నహస్తం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. నర్సింహారావు ఖమ్మంలో మెడికల్ రంగంలో స్థిరపడగా, సమ్మయ్య ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. దుర్గం రాజు వ్యవసాయంతో పాటు జర్నలిస్ట్గా కొనసాగుతున్నారు.ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్కను ముగ్గురు స్నేహితులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న తమ స్నేహబంధాన్ని చూసి గ్రామస్థులు అభినందిస్తున్నారు. నేటి తరానికి వీరి స్నేహం ఆదర్శంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.

## నిన్ను నిన్నుగా ప్రేమించుటకు...
## స్నేహమే జీవితానికి చిరునామా

- స్నేహితుల దినోత్సవం ప్రత్యేక కథనం

నిన్ను నిన్నుగా ప్రేమించుటకు... నీ కోసమే కన్నీరు నింపుటకు నేనున్నానని నిండుగా పలికే తోడొకరుండిన... అదే భాగ్యం... అనే సినీ గీతం స్నేహానికి అద్భుతమైన నిర్వచనం. జీవితంలో అన్ని బంధాలు ఒకవైపు అయితే, స్వార్థం లేని స్నేహబంధం మరోవైపు. రక్తసంబంధం కాకపోయినా.. హృదయాలను కలిపే అనుబంధమే స్నేహం.

**కష్టంలో చేయూత... సంతోషంలో తోడు**

జీవితంలో చీకట్లు కమ్ముకున్నప్పుడు, ఓటములు వెంటాడుతున్నప్పుడు, నేనున్నాను అంటూ భుజం తట్టే చేయి స్నేహితుడిది. ఆనందాన్ని రెట్టింపు చేయడం, బాధను సగానికి తగ్గించడం స్నేహానికి మాత్రమే సాధ్యం. అందుకే నిజమైన స్నేహితుడు జీవితంలో దొరికే గొప్ప సంపదగా భావిస్తారు.

**బాల్యంలో మొదలై... జీవితాంతం కొనసాగే బంధం**

బాల్యంలో ఒకే బడిలో మొదలైన పరిచయం... కళాశాలల్లో ఒకే బెంచ్‌పై కూర్చొని పంచుకున్న నవ్వులు... ఉద్యోగ జీవితంలో కలిసి సాగిన ప్రయాణం... ఇలా స్నేహం జీవితంలోని ప్రతి దశలో కొత్త రూపం దాల్చుతుంది. కాలం మారినా, దూరం పెరిగినా, నిజమైన స్నేహం మాత్రం ఎప్పటికీ చెదరదు.

**సోషల్ మీడియా స్నేహాలు... నిజమైన స్నేహం వేరు**

నేటి డిజిటల్ యుగంలో వేలాది మంది ఫ్రెండ్స్ జాబితాలో ఉన్నా, కష్టకాలంలో చేయి అందించే నిజమైన స్నేహితులు మాత్రం కొద్దిమందే. లైక్స్, కామెంట్లు కాదు... అవసరమైన సమయంలో అండగా నిలబడటమే నిజమైన స్నేహానికి కొలమానం.

**యువతకు స్నేహం ఒక బాధ్యత**

మంచి స్నేహం వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతుంది. చదువు, ఉద్యోగం, జీవిత లక్ష్యాల వైపు నడిపిస్తుంది. అందుకే యువత మంచి విలువలు ఉన్న వారితోనే స్నేహం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**స్నేహితుల దినోత్సవం ఎందుకు?**

ప్రతి ఏడాది ఆగస్టు మొదటి ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా స్నేహితులు ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు చెప్పుకోవడం, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకోవడం, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడంఆనవాయితీగా మారింది.

**ముగింపు**

డబ్బు, హోదా, ఆస్తులు జీవితంలో ఎప్పుడైనా దూరం కావచ్చు. కానీ మనసారా కోరుకునే ఒక నిజమైన స్నేహితుడు ఉంటే ప్రతి కష్టం చిన్నదవుతుంది. అందుకే... స్నేహం అంటే మాటల్లో చెప్పలేని అనుబంధం... మనసుతో అనుభవించాల్సిన మధురమైన బంధం. అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు.



వ్యాసకర్త అఫ్జల్ పఠాన్,
సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త

# వరద ముప్పుపై అప్రమత్తంగా ఉండాలి



**ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**గోదావరి తీర ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం**

**పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క**



**ఏటూరునాగారం, ఆగస్టు1 (తెలంగాణ వాణి)**

వరద ముప్పుపై ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, గోదావరి తీర ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నామని,రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క అన్నారు.శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంగపేటలో గోదావరి వరద ప్రవాహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం వరద ముంపు ప్రాంతాల బాధితులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, బ్యాక్‌వాటర్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు చెందిన 28 కుటుంబాల 112 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతున్నందని, నది పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు చేరే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్య లను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య సౌకర్యాలు సహా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులను పరామర్శించిన మంత్రి, వారికి అవ సరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలుతీసుకోవాలని సూచించారు.

## స్వర్గీయ పిన్ని ప్రశాంత్ జయంతి సందర్భంగా కోయ గిరిజనులకు అన్నదానం





**తల్లాడ, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**

స్వర్గీయ పిన్ని ప్రశాంత్ (పండు) 28వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు గిరిజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మానవతను చాటుకున్నారు. మండలంలోని నరసింహారావుపేట గ్రామంలో పిన్ని శ్రీనివాస్, రవికుమారి దంపతులు తమ స్వగృహంలో ప్రశాంత్ జ్ఞాపకార్థం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఏన్కూర్ మండలం కొత్త మేడేపల్లి ఆదిమ కోయ గిరిజన గ్రామానికి చేరుకుని సుమారు 60 కుటుంబాలకు రుచికరమైన భోజనం, పిండి వంటలు అందించారు.స్వయంగా వండిన ఆహారాన్ని సుమారు 12 కిలోమీటర్ల అడవి మార్గం గుండా తీసుకెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ కుమారుడు ప్రశాంత్ జ్ఞాపకాలను స్మరించుకుంటూ కోయ గిరిజనులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కోయ గిరిజన గ్రామస్తులు పాల్గొన్నారు.




## రేగా కాంతారావుపై కేసు రాజకీయ కక్ష సాధింపే

- లావుడ్యా సత్యనారాయణ నాయక్

**కొత్తగూడెం, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావుపై నమోదైన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్ ఆరోపించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రేగా కాంతారావుకు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను తప్పుడు కేసులతో భయపెట్టే ప్రయత్నం జరుగుతోందని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడుతు, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే రేగా కాంతారావుపై దొడ్డిదారిలో కేసు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. ఒక మహిళను అడ్డుపెట్టుకుని రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతున్న యువతి తాను ఫిర్యాదు చేయలేదని చెబుతున్న నేపథ్యంలో, ఈ వ్యవహారంపై పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అణచివేయాలనే ప్రయత్నాలు ఫలించవని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని లావుడ్యా సత్యనారాయణ నాయక్ స్పష్టం చేశారు.



## ఆటో కార్మికులకు రూ.12 వేల సాయం అందించాలి: ఐఎఫ్టీయూ




**టేకులపల్లి, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)**

మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు బానోత్ లక్ష్మణ్, ఎండీ షఫీ అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, గణేష్, తరుణ్, బాబురావు, పూల్ సింగ్ ,ప్రసాద్, సురేష్, నవీన్, శ్రీను, భద్రూ పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు



**తల్లాడ, ఆగస్టు 1 (తెలంగాణ వాణి):**

కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నార పోగు వెంకటేశ్వర్లు కలిశారు. శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించి సత్కరించారు. టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల ఆయన అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలని, రాష్ట్రంలో ఎస్సీ విభాగం బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించాలని ఆయన సూచించినట్లు వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికుల హక్కుల రక్షణే టీఆర్టీయూ లక్ష్యం

**హైదరాబాద్ లోగో ఆవిష్కరించిన కవిత జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్న అజ్గర్ హుస్సేన్ (కన్ను)**




**హైదరాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)**

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్టీయూ)ను లోగోను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల రక్షణ కోసం టీఆర్టీయూ పనిచేస్తుందని తెలిపారు. దేశంలో కార్మిక చట్టాలు, ట్రేడ్ యూనియన్ల హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే కార్మికులకు అనుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, ఐటీ రంగంతో పాటు అన్ని రంగాల ఉద్యోగులకు భద్రత కల్పించేలా పని చేస్తామని కవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జి వీరన్న, నాయకులు అజ్గర్ హుస్సేన్ (కన్ను), రవి, సురేష్, గణేష్,నరేష్, ఉదయ్, అభి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి ఆరుగురు అరెస్ట్

- ఐదుగురు పరార్ రూ.52,100 నగదు, 5 సెల్‌ఫోన్లు, 2 బైక్‌లు స్వాధీనం

**సుజాతనగర్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి)**

మండలంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. మరో ఐదుగురు పోలీసులకు చిక్కకుండా పరారయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. సర్వారం గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద శనివారం సాయంత్రం పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న భూక్యా వీరన్న, భూక్యా బిక్కులాల్, నూనావత్ అశోక్, అస్లావత్ ప్రవీణ్‌కుమార్, నూనావత్ సంతోష్, చల్లా రాజును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.52,100 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన కున్సోత్ వంశీ, చంటి, ప్రవీణ్‌కుమార్, గోపి, కుమార్ అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.